



కొత్తగా వెలిసి, కళకళ లాడిపోతున్న 'జ్యూస్ సెంటర్' చూసే సరికి ఏదైనా తాగాలనిపించింది రామ్మోహన్‌కి. ఓసారి జేబు తడుముకుని సంతృప్తి చెందాక ఆ 'జ్యూస్ సెంటర్'లోకి అడుగు పెట్టాడు. కానీ అక్కడ మిక్సీ ముందు నిలబడి బటన్లు నొక్కుతూ లస్సీలు తయారు చేస్తున్న బలరాంని చూసే సరికి మతి పోయింది రామ్మోహన్‌కి.

రామ్మోహనూ, బలరాం కాలేజ్ మేట్స్. అంతకుమించి క్లోజ్ ఫ్రెండ్స్. రామ్మోహన్ శైలజను ప్రేమించి వీరోచితంగా రిజిస్టర్ మారేజ్ చేసుకోవడంలో బలరాం సహాయం చాలా వుంది.

"అరే మోహన్... రారా... సడెన్‌గా ఐడియా వచ్చి ఈ బిజినెస్ స్టార్ట్ చేశాను నిన్నే. కూర్చో రా..డ్రింక్ తాగుదువు గానీ" అంటూ పలకరించాడు బలరాం ఆనందంగా.

డ్రింక్ పూర్తయినాక "ఎలా వుందిరా కొత్త కాపురం! మీ వాళ్ళు రాజీ పడి ఇంట్లోకి రానిచ్చారు కదా, తర్వాత ఇబ్బందులేం మొదలవ్వలేదా" నవ్వుతూ అన్నాడు బలరాం.

ఏదో చెప్పి బయటపడ్డాడు రామ్మోహన్. బలరాం జ్యూస్ సెంటర్ పెట్టడమే అదోలా వుంటే, అతడు ఎంత ఫ్రెండైనా ఓ జ్యూస్ షాపు వాడు అరే... ఒరే అనడం మరీ ఇరిటేటింగ్‌గా వుంది రామ్మోహన్‌కు.

నిన్న మొన్నటి వరకూ కాలేజ్ లైఫ్ ఎంజాయ్ చేశారు తామందరూ. ఇంతలోనే ఏం కొంప మునిగి పోయిందని... ఓ గ్రాడ్యుయేటు... అంత దిగజారి, పోయి పళ్ళ రసాలూ, లస్సీలూ చేసి అమ్ముకొంటూ, ఐస్ ముక్కలు కొట్టుకుంటూ బతకడం!

నీదు సరే. మరో ఫ్రెండ్ ప్రకాష్‌గాడు ఇంకా దారుణం. వాడు ఫ్యాన్సీ కొట్టు పెట్టాడు. అదీ కాలేజ్ రోడ్‌లోనే. ఆడంగి వెధవలా గాజులు తొడుగుతూ, సబ్బు బిళ్ళలు, కుక్క గొలుసులు, ఇంకా నానా ఛండాలం అమ్ముతున్నాడు. పైగా, ఏ కాలేజ్ రోడ్‌లో తాము స్వర్ణయుగాన్ని నడిపారో ఆ కాలేజ్ రోడ్‌లో.

అమ్మాయిల వెంటపడి, వాళ్ళు ఏదైనా ఫ్యాన్సీ షాపు కెడితే "కేర్ ఫ్రీ వాడండి... కేర్ లెస్‌గా తిరగండి" అంటూ అరిచేవాళ్ళు తాము. అదంతా మర్చిపోయి బతకడానికి దారే లేనట్టు ఒకడు ఫ్యాన్సీ కొట్టు ఒకడు జ్యూస్ సెంటర్ పెట్టారు!

'వెధవలు... డిగ్నిటీ మెయిన్‌టైన్ చెయ్యడం చేత కాని సన్నాసులు.' తనలో తనే గొణుక్కున్నాడు రామ్మోహన్.

* * * *

"అప్పుడే తొమ్మిదిన్నరయింది. ఒక్క అయిదు నిముషాలు లేటయితే చాలు హెడ్మాష్టరు మహాశయుడు విరుచుకు పడతాడు. నే వెళ్ళొస్తానమ్మా" లంచ్ బాక్స్ తీసుకుని హడావిడిగా వెళ్ళిపోయింది రామ్మోహన్ తల్లి.

ఆవిడ స్కూలు టీచరు. ఇంకో మూడేళ్ళ సర్వీసుంది. రామ్మోహన్ తండ్రి రిటైర్డు ఎలిమెంటరీ స్కూలు హెడ్మాష్టరు. విశ్రాంతి తీసుకుంటూ పెన్షను డబ్బులు ఖర్చించేవాడాయన. కానీ విశ్రాంతి బోరుగా అనిపించే సరికి ఏవో రెండు ట్యూషన్లు కుదుర్చుకున్నాడు.

"ట్యూషన్సు కెళ్ళి వస్తానమ్మా" అంటూ బయలుదేరాడు ఆయన కూడా.

"ఇదిగోండి మావయ్యా, కాఫీ తాగి వెళ్ళండి" అంటూ ఆయనకు కాఫీ అందించింది శైలజ.

"మరేనమ్మా మర్చిపోయాను. పెద్ద తనం వచ్చేస్తోంది" అంటూ కాఫీ తాగి వెళ్ళిపోయాడాయన.

పెరటి వేపున రామ్మోహన్ తమ్ముడు ఏదో సైన్ బోర్డును రంగులతో నింపుతున్నాడు. వాడో కళాపిపాసి. ఇంటర్మీడియెట్ చదువుతున్నా తీరిక సమయాల్లో యేవో డ్రాయిన్లు, సైన్ బోర్డులు రాస్తూ వుంటాడు. తమ్ముడు చేసే పన్లు రామ్మోహన్ కేమాత్రం ఇష్టం లేకపోయినా తల్లి దండ్రుల సపోర్ట్ వాడికుండటం, అంతకు మించి వాడి ప్రవర్తనలో ఉండే ఒక విధమైన కమాండ్ వల్ల ఏమీ అనలేక పోతున్నాడు.

శైలజ, రామ్మోహన్ మిగిలారు ఏకాంతంగా. "హమ్మయ్య... అంద రూ బిజీ, పద మనం కూడా బిజీ అవుదాం" అంటూ ఆమె దగ్గరికి చేరాడు రామ్మోహన్.

"కాస్త వుండండి బాబూ. నేనూ వంట చేసుకోవాలి. మీకేం మగ మహారాజులు" అంటూ తుర్రుమంది శైలజ.

* * * *

డాబా పైన పరుపు, తెల్లని బెడ్ షీట్. మల్లెపూలు

---

ఫ్లాష్‌బ్యాక్

## యోగి వేమనలో చివరి దృశ్యం

1947లో విడుదలైన వాహినీ వారి 'యోగి వేమన' అపూర్వ కళాఖండం. దీనిని వాహినీ వారి ప్రెస్టేజి చిత్రంగా విమర్శకులు పేర్కొనడం జరిగింది.

'వేమన' చిత్రం షూటింగ్ ఇంచుమించు పూర్తికావచ్చింది. ఇక చివరి దృశ్యం వేమన యోగి సమాధిలోకి వెళ్ళడం చిత్రీకరించాలి. ఒక ఎత్తయిన కొండపైన గుహలో వేమన సజీవ సమాధికి వెడుతున్నట్టు చిత్రీకరించాలి. ఆ మహనీయుని తుది దర్శనం చేసుకోవడం కోసం వందలాది ప్రజలు కొండ ఎక్కుతున్నట్టు చూపాలి.. వేమన కాలంలో మగవారికి క్రాపింగ్‌లు లేవు. ప్యాంట్లు, షర్ట్స్ లేవు. ప్యాంట్స్, షర్ట్స్ రాకుండా ముందే జాగ్రత్త పడ్డారు. ఇక క్రాపింగు లేని మగవారు కావాలి. అందరికీ గిరజాలు, ముడులు పెట్టాలంటే చాలా ఖర్చవుతుంది. ఏం చేయాలో తోచక వాహిని స్టాఫ్ ఆలోచించసాగారు. దర్శకుడు కె.వి.రెడ్డి, వేమన పాత్రధారి నాగయ్య, అభిరామయ్య పాత్రధారి లింగమూర్తి, కవి సముద్రాల చర్చలలోకి దిగారు.

ఆ విషయం గ్రహించిన బి.ఎన్. రెడ్డిగారు, దర్శకుడు కె.వి. రెడ్డిని పిలిచి "బ్రదర్, నాకో ఆలోచన వచ్చింది" అన్నారు. కె.వి. పెద్దగా "ఆగండి, బి.ఎన్.కు ఏదో కొత్త అయిడియా వచ్చింది. విందాం" అని నిశ్శబ్ద వాతావరణం సృష్టించి, "అన్నయ్యా, ఇక చెప్పు" అన్నారు. "ఏంలేదు బ్రదర్, కొండ ఎక్కే మగవాళ్ళందరికీ తలపాగాలు

(మ్యాజెర్సీ కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపిక చేసినది)




పరిచిపెట్టుంది. చంద్రుడు వెన్నెలనిస్తే, ప్రకృతి ఆ వెన్నెల్లో చల్ల దనాన్ని, గాలి కొత్త పూల పరిమళాన్ని కలిపి ఆ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా తయారు చేశాయి.

''ఏనండీ... నేనోమాట అడగనా?'' అంది శైలజ.

''ఏమిటోయ్'' బద్ధకంగా అన్నాడు రామ్మోహన్.

''మా ఫ్రెండు సుష్మ లేదూ. అది పని చేసే కంపెనీలో టైపిస్ట్ పోస్టు ఖాళీగా వుందంటే టెస్ట్‌కి వెళ్ళొచ్చాను. వెంటనే జాయిన్ కమ్మన్నారు. ఎనిమిది వందలు జీతం. డిగ్రీ చదివేప్పుడు నేర్చుకున్న టైపు, షార్టు హేండ్ ఇలా ఉపయోగపడుతున్నాయి. ఏనండీ... జాయినవ్వమంటారా?''

''దీన్ని అడగటం అనరు. చెప్పటం అంటారు. అంతా నువ్వే నిర్ణయించుకున్నాక నా అనుమతి ఏమిటి పిల్లిగా! నేను చేయాల్సింది ఊ కొట్టడం మాత్రమే'' అన్నాడు రామ్మోహన్ నిసురుగా.

''ఎందుకండీ అలా కోపగించుకుంటారు? ఇందులో తప్పేముంది? పైగా అది నా బాధ్యత కూడా. ఎందుకంటే మిమ్మల్ని మీ తల్లిదండ్రులు పోషించాలో అక్కర్లేదో నాకు తెలీదు కానీ నిశ్చయంగా నన్ను పోషించ నక్కరలేదు. అది వాళ్ళ బాధ్యత కాదు. దట్ మీన్స్ అయామ్ బికమింగ్ బర్డెన్. మనిద్దర్లో ఎవరో ఒకరు సంపాదించాలి. అది మీరైతేనేం, నేనైతేనేం? ఏదో నేన్నీళ్ళకు చన్నీళ్ళు తోడు. మీ ఇష్టం, వద్దంటే మానే స్తాను!'' అంది శైలజ.

వద్దని ఎలాగనగలడు? ఆమె చెప్పిందంతా నిజమే. తనూ సంపాదించక ఆమెనూ సంపాదించవద్దని ఎలా చెప్పగలడు. ఏ పనీ చేయనివాడుగా వద్దని అనగలిగే అధికారాన్ని, అర్హతను పోగొట్టుకున్నాడు.

''సరే... వెళ్ళు'' అన్నాడు అతికష్టం మీద.

అతడి మెదడు పొరల అడుగున అగ్ని పర్వతం కదిలింది. లావా కరుగుతోంది ఆలోచనల రూపంలో కాల్చేస్తూ. ఆమెను పెళ్ళి చేసుకున్నది తను. తిండి పెట్టి పోషించాల్సిన బాధ్యత తనది. కానీ తీసుకొచ్చి తల్లి దండ్రుల మీద ఆమె పోషణ భారాన్ని పెట్టాడు. ఆమెకు ఆత్మాభిమానం వుంది కనుక ఆ నిర్ణయం తీసుకుంది.

తమ్ముడి ప్రవర్తనలో ఆ 'కమేండ్' ఎందుకుం టుం దో ఇప్పుడర్థమవుతోంది. అతడెప్పుడూ పాకెట్ మనీ తల్లిదండ్రుల్ని అడగ్గా చూడలేదు తను. చేతిలో కళ ఉపయోగించి వాడు సంపాదిస్తున్నాడు.

రేపట్నుంచి ఇంట్లో అందరూ పనిచేసేవాళ్ళే, సంపా దనాపరులే. వాళ్ళందరి మధ్యా తానొక్కడే...... ఏ పనీ, పాటా లేని జులాయి, సోమరి, అసమర్థుడు ఎట్సెట్రా. అన్నిటినీ మించి పరాన్న భుక్కు...... డర్టీ పారసైట్.

బలరాం జ్యూస్ షాపు పెట్టినప్పుడు, ప్రకాష్ ఫ్యాన్సీ దుకాణంలో కూర్చున్నప్పుడు 'షేమ్, షేమ్' అను కున్నాడు తను. రియల్ షేమ్ ఏమిటో ఇప్పుడు తెలుస్తోంది. అది...... ఐడిల్‌గా వుండడం!

* * * *

ఉదయం... ఎప్పుడూ కొత్తదనానికి, మార్పుకూ నాందే.

'పాలు ఇంకా రాలేదు. పొద్దున్న నాలుగింటికే లేచి ఈయనెక్కడి కెళ్ళారో! త్వరగా వస్తే బావుణ్ణు..వెళ్ళి మిల్క్ పాకెట్స్ తెచ్చేవారు' అనుకుంటూ వాకిలి ఊడుస్తోంది శైలజ.

''పేపర్'' అన్న పిలుపుతో పాటు పక్కింట్లోకి పేపరు దూసుకెళ్ళిన శబ్దం. ఆయన గొంతులా వుందే మిటా అని ఉలిక్కిపడి తలెత్తిన శైలజ ముందు నుంచి, నిండుగా ఉన్న పేపర్ల సంచి తగిలించుకొని, చిర్నవ్వుల్తో సైకిల్ మీద వెళుతూ రామ్మోహన్.

ఆమె పెదవులపైకి చిరునవ్వు తొసుకొచ్చింది. ఆ రెండు చిరునవ్వుల్లో లజ్జా భావం, సిగ్గు, బెరుకు ఏమీ లేవు. కేవలం ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం అనే దీపాల తాలూకూ వెలుగులున్నాయి...... అంతే!

ముట్టేద్దాం. క్రాపులు కనిపించవు. ప్రొడక్షన్ ఖర్చు పెద్దగా కాదు'' అన్నారు బి.ఎన్. రెడ్డి.

కె.వి. రెడ్డికి ఈ ఆలోచన నచ్చింది. ''దర్శకత్వం నాకు అప్పగించినా, నీవు సెట్‌లో కనుపించకపోతే నాకు మనసు పనిచేయదు. ఓ.కె. అలాగే చేద్దాం. ఏమంటావ్ నాగయ్యా?'' అన్నారు కె.వి. హీరో గారి భావం కూడా తెలుసుకుందా మని. ''బ్రిలియంట్ అంటే మన బి.ఎన్! వెంటనే కానియ్'' అన్నారు నాగయ్య. కొందరు ఆడవాళ్ళతోపాటు, కొండ ఎక్కే వందలాది మగవారితో ఆ దృశ్యం అపూర్వంగా తీశారు. సహజంగానే గిరజాలు, ముడులు వున్న వారు కొందరు దొరికారు. మిగతా మగవారంతా తలపాగలతో కొండ ఎక్కి, వేమనకు వీడ్కోలు చెప్పే క్లయిమాక్స్ సీన్ 'యోగి వేమన'లో అద్భుతంగా తీశారు దర్శకుడు కె.వి. రెడ్డి.

—డాక్టర్ మల్లీప్రియ నాగరాజు

